# కోతి మరియ మొసలి

ఒక కోతి మరియు మొసలి స్నేహంగా ఉండేవి.కోతి రోజూ కొన్ని నేరేడు పండ్లను తన మిత్రుడు మొసలికి ఇచ్చేది. వాటిలో కొన్నిటిని మొసలి దాని భార్యకు తీసుకొని వెళ్ళేది.

ఒక రోజు మొసలి భార్య, ఆ కోతి గుండెను తినాలని అనుకున్నది.కావున మొసలి, కోతిని విందుకు తన ఇంటికి పిలిచింది.

మొసలి, ఆ కోతిని తన వీపుపై కూర్చుండబెట్టుకొని వెళుతుంది. నది మధ్యకు చేరాక తన భార్య యొక్క ప్లాన్ ను కోతికి చెప్పింది.

ఆ తెలివైన కోతి మొసలితో-"అయ్యో మిత్రమా! నాయొక్క గుండెను ఆ చెట్టు పైనే వదిలివేసి వచ్చాను. ముందే చెబితే అయిపోవుగా" అని అన్నది.

అప్పుడు మొసలి, కోతిని వెనుకకు తీసుకొని వెళ్ళింది. వెంటనే కోతి చెట్టుపైకి ఎక్కింది. ఆ కోతి మొసలితో ఎప్పుడు స్నేహం చేయలేదు.

**కథలోని నీతి:-**

దుష్టులతో స్నేహం చేయరాదు.

www.msbadi.com

LIVEWORKSHEETS